09ATP08_09ATP08.qxd 09-07-2025 AM 12:23 Page 1



## ప్రజలురైతులు ముందుకొస్తే సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటు చేస్తాం

- రైతుల అంగీకారం కోసం కంబదూరులో గ్రామసభ నిర్వహించిన అధికారులు




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో వసంత బాబు

**కంబదూరు, జూలై 08, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని సచివాలయం 1 పరిధిలో ప్రభుత్వ రంగ సంస్థలైన ఏపీ ఎన్ హెచ్ ఏ ఎల్, నీడ్ క్యాప్ సోలార్ పవర్ ప్రాజెక్ట్ ప్రతినిధులు , రెవెన్యూ అధికారులుతో కలసి రైతుల అభిప్రాయాలను తెలుసుకునేందుకు మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కంబదూరు పంచాయతీ పరిధిలోని గ్రామాలకు సంబంధించిన రైతుల అభిప్రాయాలను అధికారులు సేకరించారు. పలువురు రైతులు సంస్థల ప్రతినిధులతో తమ పేర్లను నమోదు చేసుకున్నారు. అనంతరం ఆర్డీవో వసంత బాబు, ప్రాజెక్ట్ డైరెక్టర్ శివశంకర్ నాయుడు మాట్లాడుతూ రైతుల అంగీకారం మేరకే భూసేకరణ జరుగుతుందన్నారు. ఇప్పటికే చెన్నంపల్లి గ్రామ సమీపంలో దాదాపు రెండు వేల ఎకరాల భూములను లీజుకు ఇచ్చేందుకు రైతులు ముందుకు వచ్చినట్లు తెలిపారు. 5వేల ఎకరాలలో 4 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ పవర్ ప్రాజెక్ట్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వారు వెల్లడించారు. ఎకరా భూమికి సంవత్సరానికి రూ. 30 వేలు చొప్పున లీజు మొత్తాన్ని చెల్లిస్తామని స్పష్టం చేశారు. రైతులు ముందుకు వచ్చినట్లయితే సోలార్ పవర్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేసేందుకు తమ సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కావున ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సోలార్ పవర్ ప్రాజెక్ట్ కు భూములు ఇవ్వదలచిన రైతులు వీఆర్వోలను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాలకిషన్, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ విశ్వనాథ్, మాజీ సర్పంచ్ శ్రీరాములు, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, ఎర్రి స్వామి, సంస్థల ప్రతినిధులు శివకుమార్, బాలాజీ, రెవెన్యూ అధికారులు, ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## పట్టణ వీధుల్లో ప్రచారం....తొలి అడుగుకు శ్రీకారం

-హాజరైన మండల కన్వీనర్ బాలకృష్ణచౌదరి, నరేష్, ఉత్తమ్‌రెడ్డి, నిమ్మల శ్రీధర్, నిడిమామిడప్ప



4వవార్డు ప్రచారంలో పాల్గొన్న మండల టిడిపి నాయకులు

**గోరంట్ల, జూలై 8 ప్రభాతవార్త**

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు సుపరిపాలనలో తొలి అడుగు పేరుతో నిర్వహిస్తున్న డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమాన్ని గోరంట్ల పట్టంలోని 4వవార్డు పరిధిలో మంగళవారం ఆ ప్రాంత స్టోర్ డీలర్, మాజీ మైనార్టీ సెల్ జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి అజంతుల్లా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బాలకృష్ణచౌదరి, సీనియర్ నాయకులు నిమ్మల శ్రీధర్, పులేరు మాజీ సర్పంచ్ నరేష్, ఉత్తమరెడ్డి, నిడిమామిడప్ప, మేకల జయరాం, వార్డు మెంబర్ ఆగిసం లక్ష్మీ నాగరాజు, గిరిధర్‌గౌడ్, నాగమణి, మునిస్వామి, సుబ్బరాయుడు, పసుపులేటి శ్రీనివాసులు, రామచంద్ర, తదితరులు కూరగాయల మార్కెట్ సమీపంలోని టిడిపి నేత అజంతుల్లా నివాసం వద్ద నుండి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలకు పార్టీ ముద్రించిన కరపత్రాలు అందచేస్తూ ప్రభుత్వం ప్రవేశపడుతున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అర్హత వుండి ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే వాటి వివరాలు అందచేయాలని రాజకీయాలకతీతంగా వారికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సైకిల్ షాప్ అమానుల్లా, వాల్మీకి సోమశేఖర్, బొబ్బిలి రాము, డీలర్ శంకర, నూరు మహమ్మద్, ముని, కురుబ మల్లికార్జున, కసిరెడ్డిపల్లి గంగాధర్, సుబహాన్, తదితరులు పాల్గొన్నారు.

## నీటితొట్టె లో పడి ఇద్దరు రాజస్థాన్ వాసులు మృతి

**కళ్యాణదుర్గం రూరల్ జూలై 8 ప్రభాతవార్త**




నీటి తొట్టిలో పడి మృతి చెందిన భగత్ సింగ్, జుట్టు

జీవనోపాధి కోసం కళ్యాణదుర్గం పట్టణానికి వచ్చిన రాజస్థాన్ కి చెందిన ఇద్దరు యువకులు నీటి సంపులో పడి మృత్యువాత పడ్డారు. మంగళవారం మధ్యాహ్నం కళ్యాణదుర్గం మండలం పాపంపల్లి లోని వెంకటేష్ బాబు వ్యవసాయ తోటలోని నీటి సంపులో పడిన ఇద్దరు యువకులను గుర్తించిన రైతులు పోలీసులకు సమాచారం అందించారు. రాజస్థాన్ కు చెందిన జుట్టూ (22), భగత్ సింగ్ (25) మరొక యువకుడు కలిసి పాపం పల్లి సమీపంలోని వ్యవసాయ తోటకు వెళ్లారు. అక్కడ బొప్పాయి, మామిడి చెట్ల లోని కాయలను కోసుకొని తిన్నారు. చెట్టు నుంచి కాయలను వేరు చేసే సమయంలో చేతికి అయిన జీడి, పాలను కడుక్కోవడానికి నీటి సంపు దగ్గరికి వెళ్లారు. సంపుకు చుట్టూ టార్పాలిన్ పరిచారు. ఈత రాని యువకులు ఒకరి తర్వాత ఒకరు నీటి సంపులో దిగే సమయంలో ప్లాస్టిక్ టార్పాలిన్ పై నడటంతో కాలు జారి ప్రమాదానికి గురయ్యారు. నీటి సంపులో పడిన జుట్టూ ను రక్షించేందుకు భగత్ సింగ్ సంపులోకి దిగాడు. ఇద్దరు ఊపిరాడక ఈత రాకపోవడంతో మృత్యువాత పడ్డారు. మరో యువకుడు కూడా ఇద్దరిని రక్షించ బోయినా ఫలితం లేకపోవడం తో డ్రిప్ పైపు సహాయంతో బయటపడినట్లు సమాచారం. సీఐ , ఎస్ఐ లతోపాటు పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి మృతి చెందిన ఇద్దరు యువకులలో పోస్టుమార్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు



కేక్ కట్ చేసి జయంతి వేడుకలు జరుపుకుంటున్న వైసిపి నాయకులు

**కనేకల్లు జూలై 08 ప్రభాతవార్త**

కనేకల్లు మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్ర చేపట్టి స్వయంగా ప్రజల కష్ట సుఖాలను తెలుసుకొని ఆనాడ ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ అయితేనేమి 108 సేవలు అయితేనేమి ఇలా ఎన్నో బహుత్తరమైన పథకాలను ప్రవేశపెట్టి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో ఈనాడు కూడా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి బతికే ఉన్నాడన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాటిల్ బ్రహ్మానందరెడ్డి టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి లోకేష్ రెడ్డి ఆసద్గురు చంద్రశేఖర్ రెడ్డి ఆర్కే బద్రీనాథ్ రచ్చ మర్రి హల్లి నాగరాజు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రిని కలిసిన మాజీ డిసిఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి



మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసిన తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి

**తాడిమర్రి జూలై (ప్రభాతవార్త)**

ధర్మవరం నియోజకవర్గంలో రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా తయారైందని తీవ్ర వర్షాభావంతో పళ్ళ తోటలు నిట్ట నిలువునా ఎండిపోయి రైతులు ఆర్థికంగా చితికి పోతున్నారని అటువంటి రైతులను ప్రభుత్వం ఆదుకునే విధంగా ఒత్తిడి తీసుకువచ్చి పోరాటం చేయాలని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి డీసీఎంఎస్ మాజీ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం పులివెందుల నియోజకవర్గం లోని ఇడుపులపాయలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి రైతుల సమస్యలపై విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచినప్పటికీ రైతులకు ఎటువంటి ప్రయోజనం చేకూరిన పాపాన పోలేదని అన్నారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా సకాలంలో అందేదని కానీ ఈ ప్రభుత్వం ఇప్పటివరకు చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా కట్టు కథలతో కాలం వెల్లదీస్తోందని అన్నారు. ఈ సమస్యలపై వైయస్ జగన్మోహన్ రెడ్డి సానుకూలంగా స్పందించారని రైతులకు అన్ని విధాలా న్యాయం చేసే వరకు ప్రభుత్వంపై పోరాటం చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని అన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ



విద్యార్థులతో ఉదయ్ కుమార్ తదితరులు

**హిందూపురం టౌన్ జులై 08 ప్రభాతవార్త**

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా మంగళవారం హిందూపురం పట్టణంలోని డీబికాలనీలో ఉన్న బాలిక సదనంలో లేపాక్షి వయసు ఎంపీపీ అంజన్ రెడ్డి సహకారంతో లైఫ్ ఫండ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకుడు ఉదయ్ కుమార్ తదితరులు విద్యార్థులకు నోటు పుస్తకాలు, ఇతర సామాగ్రి అందజేశారు. అనంతరం విద్యార్థుల మధ్య కేక్ కటింగ్ చేసి వైయస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న వైసిపి నాయకులు

**తాడిమర్రి, జులై 8 (ప్రభాతవార్త)**

మండల కేంద్రంలో మంగళవారం దివంగతమాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76,వ జయంతి వేడుకలను ఘనంగానిర్వహించారు. మాజీ సింగిల్ విండో అధ్యక్షులు పోరాల్ల భాస్కర్ రెడ్డి మాజీ సచివాలయ కన్వీనర్ మల్లప్ప గారి మాధవరెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమంకోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారని కొనియాడారు. ఆరోగ్యశ్రీ ,ఫీజు రీయింబర్స్మెంట్, రైతులకు ఉచిత విద్యుత్, 108 వంటి పథకాలు ఏ ప్రభుత్వము వచ్చిన కొనసాగించే విధంగా ప్రవేశపెట్టి తనదైన ముద్ర వేసుకున్న మహా నాయకుడు,అన్ని వర్గాలకు ఆరాధ్య దైవంగా నిలిచారని అన్నారు. అలాంటి మహనీయుడు మన మధ్య లేకున్నా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ మొగలాయిపల్లి శ్రీనివాసులు, సిద్దే రవిచంద్రారెడ్డి, గంగాధర్ రెడ్డి, గంగిరెడ్డి బీసాని నరసింహులు పాల్గొన్నారు.

## పండ్ల తోటల పెంపకంతో అధిక లాభాలు



బత్తాయి (చీని) మొక్కలను నాటుతున్న ఎంపీడీవో వెంకట రంగారావు

**తాడిమర్రి జులై 8 (ప్రభాతవార్త)**

పండ్లతోటల పెంపకంతో అధిక దిగుబడులు సాధించి మంచి లాభాలు పొందవచ్చని ఎంపీడీవో వెంకట రంగారావు రైతులకు సూచించారు. మంగళవారం తాడిమర్రి గ్రామపంచాయతీ పరిధిలోని రైతు కిష్టప్పకు సంబంధించిన పొలంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన చీని చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి కన్వీనర్ కూచి రామ్మోహన్, బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ తో పాటు పెద్ద ఎత్తున కూటమి నాయకులు హాజరై రైతులకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పండ్ల తోటల పెంపకం పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అందులో భాగంగా ప్రభుత్వం ద్వారా పండ్ల మొక్కల పెంపకం కోసం గుంతలు త్రవ్వడం మొదలుకొని మొక్కల కొనుగోలు ఎరువులు మరియు నీళ్లు పెట్టి కాపాడుకున్నందుకు మూడు సంవత్సరాలపాటు ఆర్థిక ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. అయిదు ఎకరాలు లోపు పొలం ఉన్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం తాడిమర్రి మండలంలో 250 ఎకరాలు టార్గెట్ గా ఇవ్వడం జరిగిందని తెలిపారు. టీడీపీ మండల కన్వీనర్ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని రైతాంగాన్ని వారి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పండ్ల తోటల పెంపకం కోసం ప్రోత్సాహం అందిస్తోందని ప్రతి రైతుకు ఆర్థిక భరోసా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ విజయ్ శేఖర్ నాయుడు, ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి, ఈసి సాయికృష్ణ, టి ఏ లు వెంకట్ కృష్ణ, అరుణ ఫీల్డ్ అసిస్టెంట్ పక్కిరిగాళ్ళ గణేష్ తోపాటు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మానసిక ఒత్తిడులతో అనేక రకాల ఆరోగ్య సమస్యలు

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త**

మానసిక ఒత్తిడులతో అనేక రకాల ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయి కనుక పని ఒత్తిడులు ఉన్నా ఎప్పుడూ ప్రశాంతంగా ఉండేందుకు ప్రయత్నించాలని మానసిక వైద్య నిపుణులు డాక్టర్ విశ్వనాథరెడ్డి సూచించారు. మండల పరిధిలోని రాకెట్ల పీహెచ్‌సీలో మంగళవారం వైద్యాధికారిణి డాక్టర్ పావని ఆధ్వర్యంలో ఆశ డే కార్యక్రమం జరుగగా ఆయన హాజరై అనేక అంశాలను తెలియజేశారు. సీహెచ్‌వో నాగరంగయ్య మాట్లాడుతూ పిల్లలు, కిశోర బాలికలు, స్త్రీలలో రక్తహీనత నివారణకై ఐరన్ పోలిక్ మాత్రలు, సమతుల ఆహారం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంల డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఎస్.మహమ్మద్ షఫీ, హెల్త్ సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు.

**కనగానపల్లి జూలై 8 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి డా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వైఎస్ఆర్ విగ్రహానికి వైసీపీ నాయకులు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. డాక్టర్ వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జలయజ్ఞం ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్తు, అందరికీ ఇల్లు అనేక సంక్షేమ పథకాలు, రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ఘనత డాక్టర్ వైఎస్ఆర్ కే దక్కుతుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మారుతి ప్రసాద్, వైసీపీ మండల నాయకులు వలగొండ భాస్కర్, వెంకటరాముడు ప్రభాకర్, కృష్ణారెడ్డి, కన్వీనర్ నాగముని, మండల వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కురుబ యూత్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు

మండల కేంద్రంలోని బీసీ కాలనీ టు కురుబ యూత్ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కురుబ యూత్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మొహరం వేడుకలు

**కంబదూరు, జూలై 08, ప్రభాతవార్త**



పీర్ల స్వాములు జలదికి తరలి వెళ్తున్న దృశ్యం

మండలం కేంద్రంలో మంగళవారం మొహరం వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపు కున్నారు. ఈ సందర్భంగా భక్తులు అగ్నిగుండంలో నడుచు కుంటూ పురవీధుల్లో పీర్లలను డప్పు శబ్దాలతో ఉత్సాహంగా ఊరేగించారు. ఊరేగింపు సందర్భంగా భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పీర్ల స్వాములు జలదికి తరలివెళ్ళాయి. మొహరం పండుగను హిందూ ముస్లిం సోదర భావంతో జరుపుకోవడంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం కార్య క్రమం జయప్రదం చేయండి : కన్వీనర్ శ్రీరాములు

**బ్రహ్మ సముద్రం జులై 8 ప్రభాతవార్త**

బ్రహ్మ సముద్రం మండల పరిధిలోని సంతే కొండాపురం. పాల వెంకటాపురం. ఎరడికెర గ్రామాల యందు బుధవారం స్థానిక శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఇంటింటా తెలుగుదేశం కార్య క్రమం పర్యటనను మండల పరిధిలోని తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు సర్పంచులు. అధికారులు సచివాలయ సిబ్బంది క్లస్టర్ ఇన్చార్జి లు గ్రామ కమిటీ అధ్యక్షులు గ్రామ ప్రధాన కార్యదర్శిలు డీలర్లు ఫీల్డ్ అసిస్టెంట్లు యానిమేటర్లు బూత్ ఇన్చార్జిలు వార్డ్ నెంబర్లు మాజీ వార్డు మెంబర్లు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## వైకాపా పార్లమెంటు పరిశీలకుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

వైకాపా మండల కన్వీనర్ యంజారేగౌడ్

**గుడిబండ జులై 08 ప్రభాతవార్త**

మండల పరిధిలోని శంకరగల్లు, రాళ్ళపల్లి పంచాయతీ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూపురం పార్లమెంటు పరిశీలకులు రమేష్ రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి విజయభాస్కరరెడ్డి, మడకశిర సమన్వయకర్త ఈరలక్కప్ప కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వైకాపా మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం కోసం నేడు బుధవారం ఉదయం 10 గంటలకు శంకరగల్లు, రాళ్ళపల్లి పంచాయతీలలో వైకాపా కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తున్నారని, ఈ సమావేశానికి వైకాపా పార్లమెంటు పరిశీలకులు, రాష్ట్ర కార్యదర్శి, మడకశిర సమన్వయకర్త లు హాజరవుతారని కావున మండలంలోని వైకాపా నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఆర్టీసీ దుకాణాలకు టెండర్లు ఆహ్వానం

**కళ్యాణదుర్గం రూరల్ జూలై 8 ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక వ్యాపారస్తులకు ఆర్టీసీ డిపో నందు 2.47 ఎకరాలు ఖాళీ స్థలం పావుగడ పోవు మార్గం నందు ఆర్టీసీ గ్యారేజ్ పక్కన 40 అడుగుల రోడ్డు ఏర్పర్చి ఇరువైపులా షాప్స్ నిర్వహించుటకు ఏపీఎస్ఆర్టీసీ వారు టెండర్ కోరుచున్నారు. 846,846,1016,956, మరియు976, స్క్వేర్ యాడ్స్ లో ఖాళీ స్థలములు అద్దెకు ఇవ్వబడనని కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపో మేనేజర్ కే రామచంద్ర ఓ ప్రకటనలో తెలిపారు . కావున ఆసక్తిగల వ్యాపార వ్యక్తులు టెండర్ అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకుని ఈ నెల 11వ తేదీ 2.00 గంటలలోగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆఫీస్, కడప దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడమైనది. పైన తెలిపిన వెబ్సైట్ నందు టెండర్ అప్లికేషన్ డౌన్లోడ్ చేసుకొని తేదీ 26.06.25 నుండి ప్రారంభమైనది తెలిపారు.

## ఎస్సీ విద్యార్థులు పోస్టల్ అకౌంట్ కు ఆధార్ అను సంధానం చేసుకోండి

**కొత్తచెరువు జులై 8 ప్రభాతవార్త.**

శ్రీ సత్య సాయి జిల్లా వ్యాప్తంగా తల్లికి వందనం నగదు జమ కాని ఎస్సీ విద్యార్థులు పోస్టల్ అకౌంట్ కి ఆధార్ అనుసంధానం చేసుకోవాలని డిఎస్డబ్ల్యుఓ ఐ శివ రంగ ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ,ప్రైవేటు ,ఎయిడెడ్ కేజీబీవీ మోడల్ స్కూల్ లలో విద్యార్థులకు తపాలా ఖాతాలను తెరిపించాలని ఆయా ప్రిన్సిపాల్ కు ఆదేశించారు జిల్లా వ్యాప్తంగా ఎస్ పి సి ఐ మ్యాపింగ్ కానీ 9, 10 విద్యార్థులు 53 మంది విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులు 180 మంది ఉన్నారు ఇలా పెండింగ్లో ఉన్న విద్యార్థులు తమ పరిధిలో ఉన్న ఎంపీడీవో ఏ ఎస్ డబ్ల్యు ఓ సచివాలయ ఉద్యోగులు పరిశీలించాలని ఆయన సూచించారు

## ఒడిసిలమ్మ అమ్మవారికి ప్రత్యక అలంకరణ

**మడకశిర, జూలై 08, ప్రభాతవార్త**



ప్రత్యేక అలంకరణలో ఒడిసిలమ్మ అమ్మవారు

పట్టణంలోని అమరాపురం బస్టాండ్ నందు వెలసిన వడిసిలమ్మ దేవాలయంలో ఆషాడ మాసం మంగళవారం అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతపురం వాసులు శ్రీమతి శ్రీ లక్ష్మీ ప్రభావతి నరసింహా మూర్తి వీరి కుమార్తె భవాని, కుమారుడు హేమంత్ కుమార్ కుటుంబంచే ఆషాడ మాసం మంగళవారం కావడంతో అమ్మవారికి వేపాకు, తమలాపాకుతో విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు, మహా మంగళారతి, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, భక్తులు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు.

## సూక్ష్మ పోషకాలైన జింక్, జిప్సం, బోరాన్‌ను రాయితీతో అందించండి

-రేణుమాకులపల్లి, నింబగల్లు పొలం పిలుస్తోందిలో కోరిన రైతులు




రేణుమాకులపల్లి గ్రామంలో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త**

సూక్ష్మ పోషకాలైన జింక్, జిప్సం, బోరాన్‌లను ప్రభుత్వం రాయితీతో అందించాలని రైతులు కోరారు. మండల పరిధిలోని రేణుమాకులపల్లి, నింబగల్లు గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారుల బృందం వేరుశెనగ పంట పొలాన్ని సందర్శించిన అనంతరం రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రేణుమాకులపల్లి, నింబగల్లు గ్రామాల్లో రేగడి భూములు అధికంగా ఉన్నందున పప్పుశెనగ అధికంగా సాగు చేస్తారని, వేరుశెనగను ఎర్ర నేలల్లో మాత్రమే సాగు చేస్తారని తెలిపారు. ఏవో బి.రామకృష్ణుడు మాట్లాడుతూ పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దిగుబడి ఆధారిత బీమాకై పంట కోత ప్రయోగాల ద్వారా లెక్కించిన వాస్తవ దిగుబడిని గత 7 సంవత్సరాల దిగుబడి ఆధారంగా లెక్కించి దిగుబడి తగ్గినపుడు బీమాను వర్తింపజేస్తారన్నారు. రైతులు ఈనెల 15వ తేదీలోపు పంట నమోదు ధ్రువీకరణ పత్రాన్ని ఆర్ఎస్‌కే అసిస్టెంట్‌వద్ద తీసుకొని పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతా పుస్తకం తీసుకొని నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీమా ప్రతినిధి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం స్పెషల్ డ్రైవ్‌ను తనిఖీ చేసిన నియోజకవర్గ ప్రత్యేకాధికారి

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలో మేజర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరుగుతున్న పారిశుద్ధ్యం స్పెషల్ డ్రైవ్‌ను మంగళవారం నియోజకవర్గ ప్రత్యేకాధికారి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ తనిఖీ చేశారు. స్థానిక చౌడేశ్వరి కాలనీలో జరుగుతున్న మురుగునీటి కాలువ శుభ్రం పనులను ఎంపీడీవో బి.వి.రవి ప్రసాద్‌తో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేకాధికారి డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ మురుగునీరు రోడ్లపైకి రాకుండా ఎప్పటికప్పుడు కాలువను శుభ్రం చేయాలని, చెత్తాచెదారాన్ని క్రమం తప్పకుండా తొలగించి ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, వార్డు సభ్యుడు వేల్పుల వాసుదేవుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ నియోజకవర్గ కో కన్వీనర్‌గా సింగాడి రాజశేఖర్

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పీఎస్) ఉరవకొండ నియోజకవర్గ కో కన్వీనర్‌గా పాల్తూరు సింగాడి రాజశేఖర్ నియమితులయ్యారు. ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా ఇంచార్జ్ చిన్న సుబ్బారావు నియామక ఉత్తర్వులు వెలువరించారు. ఈ సందర్భంగా నూతన కో కన్వీనర్ పాల్తూరు సింగాడి రాజశేఖర్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను పార్టీలు, రాజకీయాలకు అతీతంగా సమర్థవంతంగా నిర్వహిస్తూ ఎంఆర్‌పీఎస్‌ను మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా కన్వీనర్ హరి గోపాల్, నియోజకవర్గ ఇంచార్జ్ ఎర్రిస్వామి, పరిశీలకుడు మల్లెల జగదీష్, అధ్యక్షులు రాయంపల్లి సోమశేఖర్, సీనియర్ నాయకులు బెంజిమన్, పొట్టిపాడు పెన్నయ్య, మీనుగ రామాంజినేయులు, రమేష్‌బాబు, యల్లన్న, కొనాపురం ఎర్రిస్వామి, కరకముక్కల వెంకటేష్, ముద్దలాపురం పెద్దన్న, కూడేరు రాజు, సూర్యనారాయణ, లక్ష్మన్న, ఉద్యోగుల సంఘం నాయకులు ఎం.భాస్కర్‌బాబు, సాకే భాస్కర్, దుర్గాప్రసాద్, వంశీకృష్ణకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటరు నమోదు, క్లైముల పరిష్కారాలు పకడ్బందీగా జరుగాలి

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త**

ఓటరు నమోదు, క్లైముల పరిష్కారాలు పకడ్బందీగా జరుగాలని ఓటరు నమోదు అధికారి, కేఆర్ఆర్‌సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.తిప్పేనాయక్ అన్నారు. ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 6 రోజులపాటు జరిగే బీఎల్‌వోల శిక్షణా కార్యక్రమం మంగళవారం పట్టణంలోని ఆర్డీటీ ఫీల్డు కార్యాలయంలో విడపనకల్లు మండలానికి చెందిన బీఎల్‌వోల శిక్షణతో ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఉదయం, మధ్యాన్నం రెండు విడుతల్లో జరిగిన శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న ఈఆర్‌వో డి.తిప్పేనాయక్ మాట్లాడుతూ ఓటరు నమోదులో పారదర్శకంగా వ్యవహరించాలని, క్లైములపై విచారణ జరిపి న్యాయమైన పరిష్కారం చూపాలన్నారు. ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. 9న వజ్రకరూరు మండలానికి చెందిన బీఎల్‌వోలకు, 10, 11 తేదీల్లో ఉరవకొండ మండలానికి చెందిన, 16న బెలుగుప్ప, 16న కూడేరు మండలానికి చెందిన బీఎల్‌వోలకు శిక్షణ కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా, ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్ సి.వి.వరప్రసాద్, మాస్టర్ ట్రైనర్ డాక్టర్ ఐయ్యన్న తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్‌గా టి.గణేష్‌బాబు, సెక్రెటరీగా ఎస్.క్రిష్ణమోహన్

**ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త**

2025-26 సంవత్సరానికిగాను లయన్స్ క్లబ్ రీజియన్ ఛైర్మెన్‌గా టి.గణేష్‌బాబు, సక్రెటరీగా ఎస్.క్రిష్ణమోహన్ నియమితులయ్యారు. ఈ మేరకు క్లబ్ మంగళవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ సందర్భంగా రీజియన్ బాధ్యులు మాట్లాడుతూ తమపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ రీజియన్‌లోని క్లబ్బుల్లో నిర్ధేశిత కార్యక్రమాలు పకడ్బందీగా జరిగేలా అందరి సహకారంతో కృషి చేస్తామన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

**పుట్టపర్తి, జూలై 08, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 10 వ తేదీ గురువారం కొత్తచెరువు పర్యటిస్తున్న సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం వైపు నుండి వచ్చే వాహనాలు కేసాపురం వద్ద నుండి మైలసముద్రం ,నారేపల్లి ,బుచ్చయ్య గారిపల్లి, కర్ణాటక నాగేపల్లి వైపు వెళ్లాలన్నారు. అలాగే పెనుగొండ నుండి వచ్చే వాహనాలు సాయి నగర్ క్రాస్ నుండి, జగరాజు పల్లి, జగరాజు పల్లి క్రాస్ ,బడే నాయక్ తాండ, బీడుపల్లి, బ్రాహ్మణపల్లి గణేష్ సర్కిల్ చిత్రావతి బైపాస్ నుండి వెళ్లాలన్నారు. గోరంట్ల వైపు నుండి వచ్చే వాహనాలు కూడా జగరాజు పల్లి క్రాస్ నుండి బడే నాయక్ తాండ బీడిపల్లి బ్రాహ్మణపల్లి వైపు చిత్రావతి బైపాస్ కర్ణాటక నాగేపల్లి వైపు వెళ్లాలన్నారు. ముదిగుబ్బ వైపు నుండి వచ్చే వాహనాలు నాగనంద ఆశ్రమం నుంచి, జూన్కంపల్లి కర్ణాటక నాగేపల్లి, వైపు వెళ్లాలన్నారు. కదిరి వైపు నుండి వచ్చే వాహనాలు కూడా కర్ణాటక నాగేపల్లి వైపు వెళ్లాలన్నారు. తాత్కాలికంగా కర్ణాటక నాగేపల్లి చిత్రావతి బ్రిడ్జి దగ్గర బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి గారి పర్యటన ముగిసే వరకు ఈ విషయాన్ని వాహనదారులు అందరూ గమనించి సహకరించవలసిందిగా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## మూడుముక్కలాటకు అధిష్టానం చెక్ పెట్టాలి

- 2029 ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తా
- వైయస్ జయంతి వేడుకల్లో నవీన్



ఆటో డ్రైవర్లకు దుస్తులు అందిస్తున్న నవీన్

హిందూపురం టౌన్ జులై 8 ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో హిందూపురం నియోజకవర్గం నందు మూడుముక్కలాట జరుగుతోందని గ్రూపుల పరిష్కారానికి అధిష్టానం ఇప్పటికైనా నడుం బిగించి సయోధ్య కుదరచాలని ఏపీ ఆగ్రోస్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నవీన్ నిశ్చల్ కోరారు. వైయస్సార్ జన్మదిన వేడుకలు నవీన్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హిందూపురంలో గ్రూపుల వల్ల వైసీపీ ప్రతిష్ట రోజు రోజుకు దిగజారి పోతుందని అన్నారు. ఎన్నికల్లో పార్టీ గెలవదు అని మమ్మల్ని నిందిస్తే ఏమి ప్రయోజనం అని, గ్రూపుల మధ్య సయోధ్య కుదరచకుండా అధిష్టానం నిర్లక్ష్యం వహించడమే దానికి కారణం అన్నారు. పార్టీ టికెట్ తనకు ఇచ్చిన, ఇవ్వకపోయినా 2029 అసెంబ్లీ ఎన్నికల్లో హిందూపురం నుంచి తాను పోటీ చేయడం తథ్యమని ప్రకటించారు. మూడు గ్రూపులను అధిష్టానం పిలిపించి మాట్లాడి విభేదాలు పరిష్కరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 2029 అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్.డి.ఎ. అభ్యర్థులు ఎలా గెలుస్తారో తాను చూస్తానని అన్నారు. వైయస్ జయంతి సందర్భంగా భారీ కేక్ను కట్ చేశారు. రైతులకు మొక్కజొన్న విత్తనాలను పంపిణీ చేశారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లకు యూనిఫాం దుస్తులను అందించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు నరసింహారెడ్డి, కిరణ్ గౌడ్, ఫజులూర్ రెహమాన్, తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షం కోసం గ్రామదేవతలకు విశేష పూజలు



గ్రామదేవతకు పూజలు నిర్వహించిన దృశ్యం, అన్నదానం చేస్తున్న దృశ్యం

లేపాక్షి, జూలై 8 ప్రభాతవార్త

వర్షం కోసం మండలంలోనే సిరివరం గ్రామంలో గ్రామ దేవతలు సత్యమ్మ, మారెమ్మలకు విశేష పూజలు నిర్వహించారు. మంగళవారం గ్రామదేవతలకు సిరివరం యువకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. కుంకుమ పూజా కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అమ్మవారిని అలంకరించారు. ఈ సందర్భంగా సిరివరం గ్రామ మహిళలు ఉపవాస దీక్షతో వరుణదేవుడు కరుణించాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అర్చకులు అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. హాజరైన వారికి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం సిరివరం గ్రామ యువకులు భారీఎత్తున అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న ఏఒ శ్రీలత

లేపాక్షి, జులై 8 ప్రభాతవార్త

మండలంలోని మైదుగోళం, కంచిసముద్రం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి శ్రీలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025 ఖరీఫ్ సీజన్కు సంబంధించి ఇన్సూరెన్స్ను రైతులు ఏ విధంగా చెల్లించాలో వివరించారు. మట్టి నమూనాలను అనుసరించి ఎరువుల వాడకాన్ని ఏ విధంగా నిర్వహించాలో తెలిపారు. సూక్ష్మ పోషకాల తత్వాన్ని వివరించారు. విత్తనశుద్ధి, ఈ పంట నమోదుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హార్టీకల్చర్ టిఏ యాసిన్, మైదుగోళం సర్పంచు రామచంద్రారెడ్డి, రైతులు శ్రీరామ్రెడ్డి, విఎస్ఏ హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి

- మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ



కేక్ కట్చేస్తున్న మాజీ మంత్రి మాలకొండ శంకర్ నారాయణ, నాయకులు

పెనుకొండ జులై 8 ప్రభాతవార్త

రాష్టమాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మాజీ మంత్రి మాలకొండ శంకర నారాయణ పిలుపునిచ్చారు. పట్టణంలో మంగళవారం ఆయన నివాసంలో జరిగిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి సేవలను గుర్తు చేస్తూ ఆయన ఆశయ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యం లో పని చేద్దాం అని పిలుపునిచ్చారు. అంతకుముందు వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి కార్యకర్తలు నాయకులు స్వీట్లు పంచుకున్నారు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల నుండి తరలివచ్చిన వందల మంది కార్యకర్తలు నాయకులు వైయస్సార్ కు ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు కార్యక్రమాలలో ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఉమర్ ఫరూక్ వైసీపీ నాయకులు కలిపి శ్రీనివాసులు నారాయణరెడ్డి కౌన్సిలర్లు రామాంజనేయులు పాల్గొన్నారు

## స్పీడ్ పోస్ట్ ద్వారా ఓపెన్ స్కూల్ మరియు ఇంటర్ సర్టిఫికెట్స్

కొత్తచెరువు జూలై 8 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం(ఏపీ ఓ ఎస్ ఎస్) అమరావతి వారి ఎస్ ఎస్ సి మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు 2025 లో పాసైన అభ్యాసకులందరికీ ఆన్లైన్ అడ్మిషన్ సమయంలో నిక్షిప్తం చేసిన ఇంటి అడ్రస్ కి స్పీడ్ పోస్ట్ ద్వారా ఎస్ఎస్సి మరియు ఇంటర్మీడియట్ పాస్ సర్టిఫికెట్ మరియు మైగ్రేషన్ కాంట్రా స్స్ర్ సర్టిఫికెట్స్ పోస్టులో పంపబడినవని డీఈవో జి కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు

## డ్రైనేజీలు ఏర్పాటు చేసుకోండి లేదా ఇంకుడు గుంతలు నిర్మించుకోండి

- అగళి రోడ్లను పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ డిఈ మనూనాయక్, ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్



అగళి రోడ్లను పరిశీలిస్తున్న డిఈ, ఎంపిడిఓ తదితరులు

అగళి, జులై 8 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో డ్రైనేజీలు లేకపోవడంతో మురికి నీటితోపాటు బట్టలు శుభ్రం చేసిన నీటిని, చెత్తా చదారాన్ని రోడ్లపై వేస్తున్నారని ఇది చాలా ప్రమాదకరమని, రోడ్లపై మురికి పేరుకు పోవడం వల్ల అందులో పందులు, దోమలు, ఈగలు స్వైర విహారం చేస్తున్నాయని, దోమలు భారిన ప్రజలు పడి వివిధ రోగాలకు గురవుతున్నారని, అందుకే మండల కేంద్రంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో డిఈ మనూనాయక్, ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్, సర్పంచు లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, కార్యదర్శి రంగనాథ్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ రామాంజినేయులు తదితరులు అగళి రోడ్లను పరిశీలించి మురికి కాలువలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు కానీ ఎగువ ప్రాంతంలోని మురికి నీరు దిగువ ప్రాంతంలోకి రావడానికి వీలు లేదని అక్కడక్కడ ప్రజలు అభ్యంతరాలు తెలపడంతో డ్రైనేజీ లేని అగళిలో డ్రైనేజీ వ్యవస్థ వద్దు అనుకుంటే కనీసం వారివారి ఇళ్ల ముందు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని వాటికి ఉపాధిహామీ పథకంలో డబ్బులను సైతం ఇవ్వడానికి నిర్ణయం తీసుకుంటామని అందుకు సహకరించాలని గ్రామ ప్రజలను కోరారు.

## బాల్య వివాహాల నిరోధాలకు ప్రత్యేక చట్టాలు



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి

అగళి, జులై 8 ప్రభాతవార్త

కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా మహిళా శిశు సంక్షేమ, ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి, బాల్య వివాహాల పరిరక్షణ సమితి విభాగం బిసిపిఓ మహేష్ ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సిడిపిఓ నాగమల్లేశ్వరి సహకారంతో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరిగింది. చిన్నపిల్లలకు వివాహాలు చేయవద్దని, మహిళలకు 18 సంవత్సరాలు, పురుషులకు 21 సంవత్సరాలు దాటిన తర్వాతే వివాహాలు చేయాలని, మైనర్లకు వివాహాలు జరిపిస్తే అనర్థాలు ఏర్పడుతాయని, వారు గర్భం దాల్చడంతోపాటు ప్రసవ సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని, తల్లికి బిడ్డకు ఇది చాలా ప్రమాదకరమని తెలిపారు. దీనిపై మండల స్థాయి అధికారులు అవగాహన కల్పించారు. బాల్య వివాహ నిరోధక కమిటీలు బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులను, చైర్మన్లను సచివాలయాల కమిటీలకు బాల్య వివాహ నిషేధ చట్టం-2006, బాలికలపై లైంగిక వేదింపుల నిషేధ చట్టం 2012, ఏపి మోడల్ రూల్స్ జీవో ఎంఎస్ నెం.31-39, గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీల బాధ్యతలను వివరించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ నాగమల్లేశ్వరి, ఉపాధ్యాయులు, విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శిలు, అంగన్వాడీ కార్యకర్తలతోపాటు ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి, వనజాక్షి, తేజశ్విని, ప్రసన్నలక్ష్మి, ఏఎస్ఐ శ్రీరాములు, ఆర్డిటి ఏటిఎల్ ఓబుళేసు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీలో భాగంగా పండ్ల మొక్కల పెంపకం



పండ్ల మొక్కలు నాటుతున్న ఎంపిపి, జడ్పిటిసి

అగళి, జులై 8 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రాయలసీమ ప్రాంతంలో విరివిగా పండ్ల మొక్కల పెంపకానికి ప్రాధాన్యతనిస్తోంది. అందులో భాగంగా హార్టికల్చర్ ప్లాంటేషన్ కింద కురుసాంగనపల్లి గ్రామంలో రైతు హనుమంతరాయప్ప, హరిష్ పొలంలో దానిమ్మ మొక్కలను జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు తదితరులు నాటి నీళ్ల పోశారు. ముఖ్యమంత్రి రాయలసీమపై ప్రత్యేక దృష్టి సారించారని పండ్ల మొక్కల పెంపకానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. అందులో భాగంగా అగళజ మండలంలో అన్ని పంచాయితీల్లో పండ్ల మొక్కల పెంపకానికి మంగళవారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, క్లస్టర్ ఇన్చార్జ్ శివకుమార్, తెలుగు యువత నాయకులు రామనపల్లి మంజునాథ్, శివన్న, రవి, గోవిందప్ప, ఏపిఓ మంజునాథ్, టెక్నికల్ అసిస్టెంట్ గిరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘు, హనుమంతరాయప్ప, మహేష్, ఈరన్న, భూతరాజు, నందీష్, రంగనాథ్, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, గోవిందప్ప, మధు, రాజ్గోపాల్, స్వామి, గురునాథ్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత వైయస్సార్ జయంతి వేడుకలు



వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

అమరాపురం జులై 8 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అమరాపురం వైఎస్ఆర్ సర్కిల్ నందు దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మంగళవారం వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఎం. వాగేష్, రాష్ట్ర వైకాపా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హాలుకూరు కాంతరాజ్ సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి వైయస్ ఆర్ అమర్ రహే అని నినాదాలు చేశారు .ఈ కార్యక్రమం నందు వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్, ఎంపీపీ ఈరన్న, వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి, రంజిత్, కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీర క్యాతరాయప్ప, ఎంపీటీసీలు ధనుంజయ, నాగభూషణ్ కెంచప్ప, నారాయణగౌడ, మూర్తి, హనుమంతరాయ,ఎస్ సి సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు ఉప్పార్లపల్లి శివన్న , సీనియర్ నాయకులు ప్రసాద్, జెకె నరసింహమూర్తి,యంజారప్ప, ఆటో తిప్పయ్య, మల్లికార్జున, రామ్మూర్తి, నటరాజ్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్, సర్పంచ్ జితేంద్ర, సదా నంద గౌడ్, చిత్తయ్య, బీడీ మూర్తి, సురేష్, మాజీ సర్పంచ్ జోగేంద్ర, కృషా రెడ్డి, పాండప్ప అనిల్ కుమార్, మైనారిటీ నాయకులు అన్వర్ పాల్గొన్నారు.

## వివిధ పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు

రామగిరి, జూలై 8 ప్రభాతవార్త

ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ కే.రామసుబ్బయ్య, కుంటి మద్ది గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి విస్తరణ అధికారి, అగ్రికల్చర్ అసిస్టెంట్, రైతులు పాల్గొనడం జరిగినది. ప్రస్తుతం మొక్కజొన్న, వేరుశనగ, వరి, కంది, పంటలు వేసుకోవడానికి జులై మాసం అనుకూలం వేరుశనగ ప్రస్తుతం శాకీయ దశ నుంచి కాయ దశ వరకు ఉన్నది. ప్రస్తుతము రసం పీల్చే పురుగులు నివారణకు ఎమిడో క్లోప్రేడ్ 0.4 మిల్లీలీటర్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. మొక్కజొన్న ప్రస్తుతం 10 రోజుల నుంచి 60 రోజులు పంట ఉన్నది. దీనికి ఎరువుల యాజమాన్యం ముఖ్యమైనది 25, 30 రోజుల, 4050 మధ్యలో 50 కెజిల యూరియా వాడవలెను. కత్తెర పురుగు ఆశించినట్లయితే ఇమామెక్టిన్ బెంజేట్ 0.3 గ్రామ్స్ లేదా రీనాక్సాఫీర్ 0.3 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని అధికారులు సూచించారు.

## జనసందోహాల మధ్య ముగిసిన మొహరం వేడుకలు

- భక్తులతో కిటకిటలాడిన వెంకటగారిపల్లి సత్రం



భేటీలకు తరలివచ్చిన ప్రజలు

బత్తలపల్లి, జూలై 8 ప్రభాతవార్త

మండలంలో మొహరం వేడుకలు జనసందోహాల మధ్య ఘనంగా నిర్వహించారు. గత పది రోజులుగా మండలంలోని వివిధ గ్రామాలలో పెద్ద, చిన్న ఖాసీంస్వామి మొహరం వేడుకలు జరుపుకున్నారు. మండలంలోని వెంకటగారిపల్లి సత్రం వద్ద మంగళవారం జరిగిన భేటీ కార్యక్రమంలో సంబరాలు మిన్నంటాయి. వేలాది మంది ప్రజల నడుమ వివిధ గ్రామాలకు చెందిన పీర్ల భేటి అయ్యాయి. మొహరం వేడుకలలో చివరి రోజున మండల పరిధిలోని మాల్యవంతం, లింగారెడ్డిపల్లి, వెంకటగారిపల్లి, అనంతసాగరం గ్రామాల పీర్లు వెంకటగారిపల్లి సత్రం వద్ద భేటి అయ్యాయి. వేడుకలలో చిన్నా, పెద్ద, ఆడ, మగ తారతమ్యం లేకుండా పాల్గొని చిందులు చేయడంతోపాటు పీర్ల భేటీని ఆనందంతో తిలకించారు. పీర్ల భేటీ అయిన తరువాత ఎవరి గ్రామాలకు ఆయా పీర్లు వెళ్లిపోయాయి. భేటి సమయంలో భక్తులు మొక్కుబడుల రూపంలో బెల్లపు ఉండలను పీర్లపైకి విసిరి తమ మొక్కులను తీర్చుకున్నారు. బేటి సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. తరలివచ్చిన. భక్తజనసందోహాన్ని కట్టడి చేశారు. బేటిల అనంతరం ఆయా గ్రామాలలోని అగ్నిగుండంల దగ్గర జంతు బలులు గావించారు. ఈ వేడుకల్లో ఆయా గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. **భక్తి శ్రద్ధలతో జలది కార్యక్రమం:** మంగళవారం తెల్లవారుజామున మండలంలోని పలు గ్రామాల్లోని పీర్లను చావిడిలో నుంచి బయటకు తీసుకువచ్చి ముజావర్లు చదివింపులు చేశారు. సాయంత్రం మండలంలోని పోట్లమర్రి, గంటాపురం, వేల్పుమడుగు, రాఘవంపల్లి, ఈదుల ముష్టూరు, సంజీవపురం, లింగారెడ్డిపల్లి, వెంకటగారిపల్లి, అనంతసాగరం, మాల్యవంతం తదితర గ్రామాల్లో జలది కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మఖాన్ల వద్ద నుంచి పీర్లను ఊరేగింపుగా గ్రామ బయటి వరకు తీసుకువెళ్లి జలది కార్యక్రమాన్ని ముగించారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరిపీల్చుకున్నారు.

## బైక్ పై నుండి క్రిందపడి చిన్నారి మృతి

వజ్రకరూర్ జూలై 8 ప్రభాతవార్త

తనతో ఆడుకోవడానికి, భవిష్యత్తులో తనకు అండగా నిలవడానికి తమ్ముడు జన్మించాడని చూసి, ఆనందించి ఇంటికి తిరిగి వస్తుండగా విధికి కన్నుకుట్టి.... తమ్ముడికి దూరంగా అక్కను అందరాని లోకాలకు తీసుకువెళ్లి కుటుంబానికి శోకాన్ని మిగిల్చిన ఘటన మంగళవారం మండలంలోని చాబాల గ్రామంలో చోటుచేసుకుంది. చిన్నారి తండ్రి ధనుంజయ తెలిపిన వివరాలు ప్రకారం... నాలుగు రోజుల క్రితం ఆయన భార్య రేవతి ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిలో మగ పిల్లవాణ్ణి ప్రసవించింది. పిల్లవాడిని చూడడానికని తండ్రితో కలిసి చిన్నారి షణ్ముఖ ప్రియ(4)ను మంగళవారం ఆస్పత్రికి తీసుకువెళ్లాడు. తమ్ముని చూసి ఆనందంతో కేరింతలు వేసి పిల్లవానితో ఆడుకొని ఇంటికి తిరిగి వస్తుండగా.... ఉరవకొండ చాబాల మధ్య మార్గంలో ఉన్న హంద్రీనీవా ఉపకాలువ దాటిన తరువాత బైకు అదుపుతప్పి కింద పడ్డారు. చిన్నారి అక్కడికక్కడే మృతి చెందింది. తండ్రికి గాయాలయ్యాయి. తల్లి రోధించడం చూసిన పలువురు కళ్ళ నీళ్లు పెట్టుకున్నారు. ఆమెను ఓదార్చడం ఎవరి తరం కాలేదు. కుటుంబం తీవ్ర శోకసముద్రంలో మునిగిపోయింది.



షణ్ముఖ ప్రియ

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

- బి టి పి కాలువ భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఎప్పుడు
- ఆర్ డి పి ఎఫ్ ఆర్ సి రెన్యువల్ మాటలకే పరిమితమా



విస్తృత స్థాయి సమావేశంలో మాట్లాడుతున్న రంగయ్య

బ్రహ్మసముద్రం జులై 08 ప్రభాతవార్త

బ్రహ్మ సముద్రం మండల కేంద్రం నందు మాజీ ముఖ్య మంత్రి వైఎస్ రాజ శేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు వైసీపీ మండల కన్వీనర్ పాలబండ్ల చంద్రశేఖర్ అధ్యక్షతన మండల అధ్యక్షుడు కంబం చంద్రశేఖర్ రెడ్డి సర్పంచ్ పూజ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా నియోజక వర్గం సమన్వయ కర్త మాజీ ఎంపీ తలారి రంగయ్య.సీనియర్ నాయకుడు ఉమా మహేశ్వర నాయుడు తిప్పేస్వామి.హనుమంత్ రెడ్డి దొడగట్ట నారాయణ చౌదరి హాజరయ్యారు.ముందుగా వై ఎస్ ఆర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం నాంజాపురం గోపాలరెడ్డి వ్యవసాయ క్షేత్రం నందు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో తలారి రంగయ్య ప్రసంగిస్తూ కూటమి ప్రభుత్వం ఎన్నికల యందు ఇచ్చిన హామీ లు నెరవేర్చలేదని 2014 నందు బి టి పి.ప్రాజెక్టుకు హంద్రీనీవా కాలువ కు భూమి పూజ చేసి కేవలం ఆర్భాటంగా ప్రారంభించి భూబాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా కాలువ పనులు ఆపేసినారని జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బాధితుల కు 75 శాతం డబ్బు లు చెల్లించామని మిగిలిన బాధితుల నష్టపరిహారం చెల్లించకుండా రెండవసారి బి టి పి పనులు పునః ప్రారంభించడం జరిగిందని కావున ఇప్పటికైనా భూమిని కోల్పోయిన రైతులకు అందాల్సి న పరిహారం చెల్లించి కాలువ పనులు చేయాలని హితవు పలికారు కళ్యాణదుర్గం ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగుపరుస్తున్న ఆర్ డి టి సంస్థ ఎఫ్ఆర్సి రెన్యువల్ చేపించి తీరుతామని చెప్పిన ఎమ్మెల్యే ఎందుకు పరిష్కరించలేదని ప్రశ్నించారు అదే విధంగా మండల నందు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు నాయకులు సైనికులగా పనిచేసి వై ఎస్ ఆర్ పార్టీని బలోపేతం చేయాలని రా బోవు స్థానిక సంస్థల ఎన్నికల యందు ప్రతి ఒక్కరూపనిచేసి వైఎస్ఆర్ పార్టీకి గట్టి మెజార్టీ తేవాలని తెలియజేశారు కూటమి ప్రభుత్వం కొందరు తెదేపా నాయకులు చేస్తున్న అక్రమాలను ప్రజలకు తెలియజేసి వారి దౌర్జన్యాలని ఎండగట్టాలని కార్యకర్తలకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల వైయస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు

## కట్టకిందపల్లిలో భక్తిశ్రద్ధలతో పీర్ల పండగ



కట్ట కింద పల్లి గ్రామం లో పీర్లను ఊరేగిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జూలై 08 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలం కట్టకింద పల్లి గ్రామంలో పీర్ల పండుగ బ్రహ్మోత్సవ కార్యక్రమాన్ని గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రజలు ఘనంగా నిర్వహించారు.గ్రామంలో మూడు రోజులు పాటు పీర్ల పండగలో భాగంగా మంగళవారం గ్రామ ప్రజలు పీర్ల పండుగ మహోత్స వాన్ని గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించి గ్రామంలోని వీధులలో పేర్లను ఊరేగింపుమహోత్స వాన్నినిర్వహించారు.

## దేశం గర్వించదగ్గ నాయకుడు వైయస్సార్





రక్తదానం చేస్తున్న వైసిపి నాయకులు, వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన అర్పిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,జులై 08 ప్రభాతవార్త

భారతదేశం గర్వించదగ్గ నాయకుడు,మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని నియోజవర్గ వైఎస్ఆర్సిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం వైఎస్ఆర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల ఆపద్బాంధవుడు మన రాజన్న గురించి నాకు తెలిసిన వాస్తవాలలోవైఎస్ఆర్ గా ప్రసిద్ధి చెందిన డాక్టర్ యెదుగూరి సందింటి రాజశేఖర రెడ్డి, ఒక చతురతగల రాజకీయ నాయకుడు మరియు ఆకర్షణీయమైన ప్రజా నాయకుడు, సమాజంలోని అణగారిన మరియు నిర్లక్ష్యం చేయబడిన వర్గాల అభ్యున్నతికి తన ఆదర్శప్రాయమైన అంకితభావం మరియు అంకితభావం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. జూలై 8, 1949న వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలోని పులివెందులలో జన్మించిన వైఎస్ఆర్ పేదలు మరియు అణగారిన వర్గాల హక్కులను కాపాడుకోవడానికి ఎల్లప్పుడూ పోరాడారు.రాయలసీమ ప్రాంతంలో చురుకైన నాయకుడు అయిన దివంగత శ్రీ వైఎస్ రాజారెడ్డి కుమారుడు, రాజశేఖర రెడ్డి తన విద్యార్థి దశ నుండే రాజకీయాలపై ఆసక్తిని కనబరిచారు. కర్ణాటకలోని గుల్బర్గాలోని ఎంఆర్ మెడికల్ కాలేజీలోచదువుతున్నప్పుడు, ఆయన స్టూడెంట్స్ యూనియన్ అధ్యక్షుడిగా పనిచేశారు. తిరుపతిలోని ఎస్వీ మెడికల్ కాలేజీలో హౌస్ సర్జన్స్ అసోసియేషన్ నాయకుడిగా ఎన్నికయ్యారు. ఎంబిబిఎస్ పూర్తి చేసిన తర్వాత, ఆయన జమ్మలమడుగు మిషన్ హాస్పిటల్లో కొంతకాలం మెడికల్ ఆఫీసర్గా పనిచేశారు. 1973లో, ఆయన పులివెందులలో తన తండ్రి దివంగత వైఎస్ రాజారెడ్డి పేరు మీద 70 పడకల ఛారిటబుల్ హాస్పిటల్ను స్థాపించారు. ఆయన కుటుంబం పులివెందులలో ఒక పాలిటెక్నిక్ మరియు ఒక డిగ్రీ కళాశాలను స్థాపించారు, తరువాత వీటిని ప్రసిద్ధ లయోలా గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్లకు అప్పగించారు. 1978లో క్రియాశీల రాజకీయాల్లోకి ప్రవేశించిన వైఎస్ఆర్, నాలుగుసార్లు రాష్ట్ర శాసనసభలోకి, అంతే సంఖ్యలో పార్లమెంటు దిగువ సభలోకి ఎన్నికయ్యారు. తాను చేసే ప్రతి పనిలోనూ విజేతగా నిలిచిన వైఎస్ఆర్, పోటీ చేసిన అన్ని ఎన్నికల్లోనూ గెలిచారు. నేటికీ ఆయన అభిమానులు "ఆయన వైఎస్ఆర్,ఓటమిని ఓడిస్తారు" అని నినాదాలు చేస్తారన్నారు. తన 25 ఏళ్ల రాజకీయ జీవితంలో, వైఎస్ఆర్ ప్రభుత్వంలో మరియు పార్టీలో బహుళ హోదాల్లో ప్రజలకు సేవ చేశారు. ఆయన రెండుసార్లు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏశిదిది) అధ్యక్షుడిగా ఉన్నారు 19831985 మరియు 19982000. 19801983 మధ్య, ఆయన గ్రామీణాభివృద్ధి, వైద్య ఆరోగ్యం మరియు విద్య మొదలైన వాటికి సంబంధించిన ముఖ్యమైన మంత్రిత్వ శాఖలను కలిగి ఉన్నారు. 1999 నుండి 2004 వరకు ఆయన పదకొండవ రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. తరువాత 2004 అసెంబ్లీ ఎన్నికలలో ఆయన విజయంతో ఆయన ఆంధ్రప్రదేశ్ యొక్క 14వ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి పూర్తి కాలం పాటు పనిచేశారు. ఆయన 2009 అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచి ఆంధ్రప్రదేశ్ యొక్క 15వ ముఖ్యమంత్రిగా తన పదవీకాలాన్ని కొనసాగించారు, 2009 సెప్టెంబర్ 2ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ క్రింది ప్రాజెక్టులను చేపట్టింది. 2004లో తన పదవీకాలం మొదటి రోజున, రైతులకు ఉచిత విద్యుత్తును అందించారు. దారిద్ర్యరేఖకు దిగువన నివసిస్తున్న గ్రామీణ ప్రజలకు (తెల్ల కార్డుదారులు) రాజీవ్ ఆరోగ్య శ్రీ అని పిలువబడే ఆరోగ్య బీమా కార్యక్రమం ప్రారంభించబడింది, ఇది గరిష్టంగా ..2 లక్షల వరకు అవసరమైన ఏదైనా శస్త్రచికిత్స ఖర్చును చెల్లించడానికి వీలు కల్పిస్తుంది. ఉచిత ప్రజా అంబులెన్స్ సేవను ప్రారంభించింది.పావల వడ్డీ కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళలు చిన్న వ్యాపారాలు మరియు వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి 3 వడ్డీకి రుణాలు అందించారు. ఇందిరమ్మ ఇల్లు అనేది గ్రామీణ పేదలకు భారీగా సబ్సిడీతో కూడిన గృహాలను నిర్మించడానికి ప్రారంభించబడిన కార్యక్రమం. ఆకలిని తగ్గించడానికి రెండు రూపాయలకు కిలో బియ్యం అందించే బియ్యం పథకం. బియ్యం కనీస మద్దతు ధరను కూడా పెంచారు. వెనుకబడిన వర్గాలకు కళాశాల ట్యూషన్ ఫీజు పూర్తి రీయింబర్స్మెంట్ మరియు మైనారిటీలకు రిజర్వేషన్లు ఏర్పాటు చేయబడ్డాయి. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పదవీకాలంలో ప్రధాన ప్రాధాన్యత సామాజిక సంక్షేమంపై ఉంది, ఆయన ప్రాజెక్టులలో ఎక్కువ భాగం గ్రామీణ పేదరికాన్ని తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ పథకాలతో పాటు, కేంద్ర ప్రభుత్వ ప్రధాన కార్యక్రమం అమలులో ఆయన ప్రభుత్వం ఒక ఆదర్శంగా నిలిచింది. ఆయన పదవీకాలంలో ఆయన జల యజ్ఞం ప్రాజెక్టును ప్రారంభించారు, ఇది ప్రధాన, మధ్యస్థ మరియు చిన్న నీటిపారుదల ప్రాజెక్టుల నిర్మాణం ద్వారా 10,000,000 ఎకరాల (4,000,000 హెక్టార్లు) భూమికి సాగునీరు అందించడానికి ప్రారంభించబడింది. ఇది బంజరు భూములను సాగుకు అనుకూలంగా మార్చడం ద్వారా ఆంధ్రప్రదేశ్ స్థిరమైన వ్యవసాయంలో గణనీయమైన పురోగతి సాధించడానికి సహాయపడింది. 2009 ఎన్నికలకు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రధాన ప్రచార నినాదం "అభివృద్ధి మరియు విశ్వసనీయత". గత పనితీరు ఆధారంగా ఆయన ఆధిక్యాన్ని కోరుకున్నారు, కొత్త ఎన్నికల వాగ్దానాలు చేయలేదు కానీ కొనసాగుతున్న పథకాలను కొనసాగించడానికి మరియు విస్తరించడానికి ప్రతిజ్ఞ చేశారు. ప్రతిపక్ష పార్టీలు తెలుగుదేశం పార్టీ (టిడిపి), తెలంగాణ రాష్ట్ర సమితి (టిఆర్ఎస్) మరియు కమ్యూనిస్ట్ పార్టీలతో సహా అన్ని ప్రధాన ప్రతిపక్ష పార్టీలతో కూడిన ఖిమహాకూటమిఖి (మహాకూటమి) ను ఏర్పాటు చేశాయి. ఉచిత కలర్ టెలివిజన్లు మరియు ప్రత్యేకమైన నగదు బదిలీ పథకం (సిటిఎస్) సహా అనేక ప్రోత్సాహకాలను టిడిపి వాగ్దానం చేసింది. ప్రముఖ సినీ నటుడు చిరంజీవి స్థాపించిన ప్రజా రాజ్యం పార్టీ (పిఆర్పి) అనే కొత్త పార్టీ కూడా ఉంది. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ పోటీలో గెలిచి రెండవసారి అధికారంలోకి వచ్చింది, అసెంబ్లీలో 156 సీట్లు గెలుచుకుంది (148 అంటే సాధారణ మెజారిటీ). డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పార్టీ మొత్తం 42 సీట్లలో 33 సీట్లను గెలుచుకుంది. డాక్టర్ రాజశేఖర్ రెడ్డికి ఇది గణనీయమైన విజయంగా పరిగణించబడింది.1969 తర్వాత ఆయన కాంగ్రెస్ పార్టీకి తన పనితీరు ఆధారంగా గెలిచిన మొదటి ముఖ్యమంత్రి అయ్యారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి 20092014 కాలానికి ముఖ్యమంత్రిగా 20 మే 2009న ప్రమాణ స్వీకారం చేశారు. ఈ వేడుక హైదరాబాద్లోని లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో జరిగింది మరియు దాదాపు 20,000 మంది ప్రజలు హాజరయ్యారు. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, చాలా మంది రాజకీయ నాయకుల మాదిరిగా కాకుండా, తన మాట ప్రకారం నడిచే నిజమైన భారతీయుడి స్ఫూర్తిని ప్రతిబింబిస్తాడు. ఆయన ఆలోచనలు ఆధునికమైనవి మరియుఉత్సాహభరితమైనవిగా ఉన్నప్పటికీ, డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎల్లప్పుడూ ధోతీ మరియు చేనేత వస్త్రంతో చేసిన చొక్కా వంటి సాంప్రదాయ దుస్తులను ధరిస్తాడు. సహజంగానే, ఆయన కపటత్వాన్ని ద్వేషిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కన్వీనర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

కళ్యాణదుర్గం టౌన్, జూలై 08, ప్రభాతవార్త

నిరుపేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన ఏకైక వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తలారి రంగయ్య అన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలో వైఎస్ ఆర్ 76 వ జయంతి వేడుకలను వైకాపా సమన్వయకర్త తలారి రంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఆరోగ్య శ్రీ ,108, 104 వంటి ఎన్నో పథకాలు పేదల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నాయని పేర్కొన్నారు . ఆయన బాటలోనే నడుస్తూ తనయుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని అన్నారు . అనంతరం వైసీపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు నాయకులు రక్తం దానం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మంగమ్మ, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, వైసిపి ప్రముఖ నేత మాదినేని ఉమామహేశ్వర నాయుడు, మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్, కౌన్సిలర్లు, ఎంపీపీలు, ఎంపిటీసీలు,మండల కన్వీనర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాల పై అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రవిబాబు

కళ్యాణదుర్గం టౌన్, జూలై 08, ప్రభాతవార్త

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని కళ్యాణదుర్గం డిఎస్పీ రవిబాబు అన్నారు. మంగళవారం కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డీఎస్పీ ఆధ్వర్యంలో డ్రగ్స్, మాదక ద్రవ్యాలు, బాల్య వివాహాలు, సైబర్ క్రైమ్ ఇతర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మత్తులో నేడు యువత ఆనేక నేరాలు చేస్తున్నారని , మాదక ద్రవ్యాలు సేవించడం వలన కలిగే దుష్పరిణామాల గురించి తెలియజేశారు. సమాజంలో నేరాలను అదుపు చేయడానికి పోలీస్ శాఖ శ్రమిస్తోందని, ఇందుకు ప్రజలు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పట్టణ సీఐ యువరాజు, కళాశాల ప్రిన్సిపల్ మల్లిఖార్జున, వైస్ ప్రిన్సిపల్ చిక్కబొమ్మప్ప , కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పండ్ల మొక్కలు నాటిన కన్వీనర్



పండ్ల మొక్కల నాటుతున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం. జూలై 8 ప్రభాతవార్త

బ్రహ్మసముద్రం మండలంపరిధి లో నీ.కొండాపురం నందు స్తానిక శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు గారిఆ డే శాలమేరకు మండల కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు ఆదేశాల మేరకు సర్పంచ్ వనిత మల్లికార్జున ఆధ్వర్యంలో గొల్ల నాగభూషణ అనే రైతు వ్యవసాయక్షేత్రంలో జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా పండ్ల మొక్కలు పెంపకంలో భాగంగా మామిడి మొక్కలను నాటడం జరిగింది.ఈ కార్యక్రమలో సంబంధిత అధికారులు ఈ సి జయప్రకాష్ టెక్నికల్ అసిస్టెంట్ వన్నూరు స్వామి , ఫీల్డ్ అసిస్టెంట్ లు ఎర్రి స్వామి, రామచంద్ర, మోహన్, టీడీపీ నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ విరుపాక్షి సింగిల్ విండో ప్రెసిడెంట్ అంకె ఓబులేష్ క్లస్టర్ వన్ ఇంచార్జ్ వన్నూరు స్వామి గ్రామ కమిటీ అధ్యక్షుడు మఠం చంద్రశేఖర ఐ కట్ చైర్మన్ శ్రీరాములు యూనిట్ ఇంచార్జ్ ఎర్ర స్వామి బూత్ కన్వీనర్ నరసింహ ప్రధాన కార్యదర్శి మంజు వెంకటేశులు డీలర్ చన్న మల్ల కృష్ణమూర్తి చనమల్ల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్న జననం...రాష్ట్ర ప్రజానీకానికి ఓ వరం

- ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు

గోరంట్ల, జులై 8 ప్రభాతవార్త



వైఎస్ఆర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందచేసి వారి గుండెల్లో దేవుడిలా గుడి కట్టుకున్న ఓ రాజన్న నువ్వు చుక్కల్లోకి ఎక్కినా నిన్ను మేము మరువలేమన్నా అంటూ దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని గుర్తు చేసుకుంటూ మంగళవారం గోరంట్ల వైసిపి శ్రేణులు ఘనంగా ఆయన జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గుమ్మయ్య గారిపల్లి నాలుగు రోడ్ల కూడలిలో గల వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ మండల కన్వీనర్ వెంకటేష్, పట్టణ కన్వీనర్ మేదర శంకర ఆధ్వర్యంలో పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల, పట్టణ కన్వీనర్లతో పాటు పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు నార్సింపల్లి రఘురాంరెడ్డి, మండల జెడ్‌పిటిసి పాలే జయరాంనాయక్, మాజీ మండల అగ్రి చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, ఎంపిపి ప్రమీలమూర్తి, ఎంపిటిసి వడ్డే సోమశేఖర్, మాచన్న పల్లి నారప్ప, గాండ్ల చంద్రశేఖర్ తదితరుల ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తూ వైఎస్ఆర్ అమరహై, జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం పేద ప్రజల అభ్యున్నతి కోసం దివంగత నేత వైఎస్ఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి పేదవాడికి అందేలా చేశారని గుర్తు చేశారు. అదే బాటలో మాజీ ముఖ్యమంత్రి, వైసిపి నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సైతం రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు సుభహాన్, గుమ్మయ్యగారిపల్లి మల్లికార్జునరెడ్డి, వానవోలు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ప్రధాత రాజశేఖర్ రెడ్డి



వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

వజ్రకరూరు జూలై 8 ప్రభాతవార్త

పేదల పక్షపాతి రైతు బాంధవుడు సంక్షేమ ప్రదాత దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని వైకాపా నాయకులు యువజన నాయకుడు వై భీమిరెడ్డి కొనియాడారు. వైయస్సార్ జయంతి పురస్కరించుకొని మంగళవారం మండలంలోని కొనకొండ్ల, గూళ్యపాల్యం, వజ్రకరూరు గ్రామాల్లోని వైయస్సార్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టారు. పేదల కోసం పలుసంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. సంక్షేమ పథకాల సారథిగా ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిపోయాడన్నారు. కార్యక్రమంలో సర్పంచులు జయేంద్ర రెడ్డి,లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ రామాంజనేయులు,మాజీ ఎంపీటీసీ దేవేంద్ర, నాయకులు నారాయణస్వామి , సత్యనారాయణ (సత్తి), మల్లికార్జున, లాలెప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాంధవుడు పేదల పక్షపాతి వైయస్ఆర్



వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపిపి దేవి

వజ్రకరూరు జూలై 8 ప్రభాతవార్త

రైతు బంధువులు పేదల పక్షపాతి.... దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎంపీపీ దేవి అన్నారు. మంగళవారం వైయస్సార్ 76వ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలోని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సర్పంచులు పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రైతులకు ఉచిత విద్యుత్తును అందించి వ్యవసాయంగా అభివృద్ధికి పాటుపడ్డాడు అన్నారు. హంద్రీనీవా సుజల స్రవంతి ద్వారా రాయలసీమ ప్రాంతానికి నీటిని అందించిన ఘనత అయినది అన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మోనాలిసా. జగదీష్. మండల అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి. వైఎస్ఆర్సిపి యువజన జిల్లా అధ్యక్షుడు భరత్ రెడ్డి, ఎస్పీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సోమా నాయక్, నాయకులు రామకృష్ణ వీరభద్ర , సుబోస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మొహరం వేడుకలు



జలధివాసానికి వెళ్తున్న పీర్లు

కళ్యాణదుర్గం రూరల్ జూలై 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని బోరంపల్లి గ్రామంలో మంగళవారం రోజున మొహరం పీర్ల పండుగ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత వారం రోజులుగా విశేష పూజలు అందుకున్న పీర్ల దేవుళ్ళను వెండి ఆభరణాలతో పాటు పలు రకాల పుష్పాలతో అందంగా అలంకరించి సన్నాయి వాయిద్యాలు దప్పుల మోతలనడుమ గ్రామ పురవీధుల్లో అంగరంగ వైభవంగాఊరేగింపు నిర్వహించారు. అనంతరం సాయంత్రం పీర్ల దేవుళ్ళు అగ్నిగుండం ప్రవేశం చేసిన తరువాత జలధి కార్యక్రమానికి తరలించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని పలు గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తుల హాజరై పానకాలు చెల్లించి చక్కెర చదివింపులు చేపించి మొక్కులు తీర్చుకున్నారు.

## మాల్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



రైతులతో మాట్లాడుతున్న ఏవో జగదీష్

కనేకల్లు జూలై 08 ప్రభాతవార్త

కనేకల్లు మండల పరిధిలోని మాల్యం గ్రామమునందు వ్యవసాయ అధికారి జగదీష్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో పంటలకు తెగులు గురించి నివారించడానికి తీసుకువల్సిన జాగ్రత్తలు సూచనలను క్షుణ్ణంగా వివరించారు. రైతులు విత్తనం వేసే ముందే విత్తనాన్ని శుద్ధి చేసుకుని విత్తినప్పుడు మొక్క ఆరోగ్యంగా పుడుతుంది ఎదుగుదల త్వరగా వస్తుంది దిగుబడి వచ్చేదానికి ఆస్కారం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు శరభన్న గౌడ వన్నూరు స్వామి బసవరాజు తదితరులు పాల్గొన్నారు

## వైసిపి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఉషారాణి



వైసిపి నూతన రాష్ట్ర జాయింట్ సెక్రటరీ సన్మానిస్తున్న నాయకులు

కనేకల్లు జూలై 08 ప్రభాత వార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మాజీ రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ వైసీపీ సీనియర్ నాయకుడు ఏ వన్ కాంట్రాక్టర్ జయరాం రెడ్డి సతీమణి కన్నారి సుధారాణి నీ నియమించినట్లు ఆమె తెలిపారు. కనేకల్ మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు స్టేట్ జాయింట్ సెక్రెటరీ గా నియమితులైన సందర్భంగా సొల్లాపురం రచ్చ మర్రిఆదిగానపల్లి బ్రహ్మసముద్రం మాల్యంగ్రామాలకు చెందినటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరు మంగళవారం స్టేట్ జాయింట్ సెక్రెటరీగా నియమితులైన సందర్భంగా కలే కుర్తి ఉషా రాణి ని సన్మానించారు. ఈ సందర్భంగా వైసీపీ నూతన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కన్నారి ఉషారాణి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతను అప్పజెప్పినందుకు నా సాయశక్తుల వైసిపి పార్టీకి కృషి చేస్తూ పార్టీ బలోపేతానికి అహర్నిశల కృషి చేస్తామన్నారు వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.

## ఘనంగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు

- వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లు, జూలై 8 ప్రభాతవార్త



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి మాజీ ఎమ్మెల్యే వై.వెంకట రామిరెడ్డి పాత బస్టాండ్‌లోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న ఏకైక రాజకీయ నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన లేకపోయినా ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. ఆయన అడుగుజాడల్లోనే ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలోని రోగులకు పండ్లు, బెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చినబాబు, నాయకులు జింకల రామాంజనేయులు, భీమలింగప్ప, పట్టణ అధ్యక్షులు ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్లేట్లు వితరణ



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుంతకల్లు, జూలై 8 ప్రభాతవార్త

పట్టణంలోని డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్లేట్లను పంపిణీ చేశారు. భోజన సమయంలో ప్లేట్లు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు అభ్యర్థన మేరకు దాదాపు 600 మంది విద్యార్థులకు ప్లేట్లను అందచేసినట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గోపా జగదీష్, కృపాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ప్రభాకర్, నాయకులు దేవరశెట్టి సుబ్రహ్మణ్యం, లక్ష్మినారాయణ, జయంతి సూరి పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



దివంగత సిఎం వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి, జూలై 8 ప్రభాతవార్త

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మంగళవారం దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకలను వైకాపా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి కబడ్డీ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు మంజునాథరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వన్నూరుబీ, ఎంపిపి విశాలాక్షి, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ వరలక్ష్మియాదవ్, పార్టీ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ హుస్సేన్‌పీరా, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్‌యాదవ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. తదుపరి ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు బ్రెడ్లు, పాలు పంపిణీ చేశారు. అదేవిధంగా జిల్లా నాయకుడు బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి రోగుల సౌకర్యార్థం 30 వేల రూపాయల విలువచేసే ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ పరికరాన్ని వితరణగా వైకాపా నాయకుల ఆధ్వర్యంలో వైద్యాధికారి డాక్టర్ ఎల్లప్పకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వరదరాజులు, శివరాం, ఫారుక్, ఖాజాఖాన్, అరవింద్, సర్పంచులు ఆంజనేయులు, చంద్ర, గోపాల్ నాయకులు రమణ బళ్లారి హనుమంత్‌రెడ్డి, మైనుద్దీన్, షఫీ, సివి రంగారెడ్డి, సునీల్, అన్వర్, నాయక్, రాజశేఖర్‌రెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, వైపిబాబు, డిష్ అన్వర్, రంగస్వామి, రఘునాథరెడ్డి, గురుప్రసాద్‌యాదవ్, సుభాష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండె చప్పుడు వైయస్సార్



కందుకూరులో వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్, జులై 08 ప్రభాతవార్త

దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రంలోనే పేద ప్రజల గుండెచప్పుడుగా నిలవడం జరిగిందని రూరల్ మండల కన్వీనర్ గోవిందరెడ్డి, కందుకూరు గ్రామ సర్పంచ్ ప్రశాంత్ కుమార్, ఎంపీటీసీ రాగే రేవతి పెద్దప్ప, ఉప సర్పంచ్ ఓబులేసు, వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. మంగళవారం కందుకూరు గ్రామంలోని వైయస్సార్ విగ్రహం వద్ద వారు వైఎస్ఆర్ జయంతి వేడుకల సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వాటిని అమలుపరిచి పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ అందజేయడం తో ఆయన నేటికీ ప్రజల గుండె చప్పుడు గాని నిలిచిపోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీ వింగ్ సాయినాథ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు నరసింహారెడ్డి, సుధీర్ రెడ్డి, చిన్న వెంకటప్ప, మాజీ ఎంపిటిసి వెంకట రాముడు, వెంకట్రామిరెడ్డి, బాలకృష్ణ కప్పల రాము, సాకే రాము, అధిక సంఖ్యలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఫినాయిల్ తాగి ఇంటర్ విద్యార్థి ఆత్మహత్యా యత్నం

-వివిధ కారణాలతో మనస్థానం

ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన మనోజ్ అనే ఇంటర్ విద్యార్థి ఫినాయిల్ తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని సన్నిహితులు ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా ఇక్కడ వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి నిలకడగా ఉందని ప్రాణాపాయం ఏమీ లేదని వైద్యులు తెలిపారు. మనోజ్ ఆత్మహత్య చేసుకోవడానికిగల కారణాలు తెలియరాలేదు. ఆయన గత కొంత కాలంగా ఏదో విషయమై ముభావంగా ఉంటూ ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు సన్నిహితుల ద్వారా తెలిసింది. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్మరణీయులు దివంగత సీఎం వైఎస్సార్

-వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్సార్ జయంతి



ఉరవకొండలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త

ప్రజల గుండెల్లో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి చిరస్మరణీయులని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతిను ఆ పార్టీ మంగళవారం ఉరవకొండలో ఘనంగా నిర్వహించింది. ప్రధాన కూడళిలోగల దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అక్కడే కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన ఆరోగ్యశ్రీ, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతు రుణమాఫీ, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లాంటి పథకాలతో ఆయన ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. జలయజ్ఞం చేపట్టి కోటి ఎకరాలకు సాగునీటిని అందించడానికి చేపట్టిన ప్రాజెక్టు ఫలాలను నేడు రైతుల అందుకొంటున్నారన్నారు. రాయలసీమను సస్యశామలం చేయడానికి చేపట్టిన హంద్రీనీవా పథకంతో నేడు లక్షలాది ఎకరాలు సాగులోకి వచ్చి సాగు, తాగునీటి సమస్య పరిష్కారం అయిందన్నారు. వైఎస్సార్ అకాల మరణాన్ని జీర్ణించుకోలేక వందలాది మంది గుండె పగలి మరణించారంటే ఆయనకు ప్రజల గుండెల్లో ఎలాంటి స్థానం ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ, మహిళా విభాగం మండల అధ్యక్షులు వసంతమ్మ, పార్టీ పట్టణ అధ్యక్షులు, వైస్ ఎంపీపీ ఈడిగ ప్రసాద్, రూరల్ మండల అధ్యక్షులు రాయంపల్లి ఎర్రిస్వామిరెడ్డి, సమన్వయకర్త మూలగిరిపల్లి ఓబన్న, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, నాయకులు ఎం.బసవరాజు, కె.గోవిందు, ఈశ్వర్, వెలిగొండ శివ, శ్రీరాములు, ధనుంజయ, అంగదాల అంజి, మల్లికార్జున, పచ్చిరవి, చిన్న భీమ, వేమన్న, నిమ్మల రమణ, వడ్డే ఆంజినేయులు, కమ్మటి రామాంజినేయులు, ఓబయ్య, ఎర్రిస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి

-విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నాయకులు




దివంగత సీయం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతిను కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన కూడళిలోగల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలతోపాటు పార్టీ కండువాకప్పి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మనుషుల్లో మహణీయుడు వైఎస్సార్ అని ఆయన కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు ముందు తరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి సోనియా శీనా, ఉపాధ్యక్షులు బ్యాళ్ళ శివప్రసాద్, జిల్లా కేకేసీ చైర్మెన్ అబ్బాస్ రహిమాన్, పట్టణ అధ్యక్షులు టి.సుధాకర్, నాయకులు చీకలగుర్కి చంద్ర, రేణుమాకుపల్లి రవి, మీనుగ ఓబులేసు, టైలర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం

-కిరాణి దుకాణంలో కాలిపోయిన నిత్యవసరాలు, రూ.2 లక్షలు ఆస్తినష్టం



చిన్న ముష్టూరు గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన కిరాణా దుకాణం

ఉరవకొండ, జూలై 8 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో సోమవారం రాత్రి 11.30 గంటల సమయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా బీజేవైఎం రాష్ట్ర నాయకుడు రమేష్‌కు చెందిన కిరాణి దుకాణంలో మంటలు చెలరేగి అందులోకి నిత్యవసర వస్తువులన్నీ కాలిపోగా 2 లక్షల రూపాయల మేర ఆస్తినష్టం సంభవించింది. దుకాణంలోంచి ఉన్నఫలంగా పొగలు రావడంతో గమనించి స్థానికులు తమకు సమాచారం అందించగా దుకాణం చెలరేగిన మంటలను అదుపు చేయడం జరిగిందన్నారు. మొహర్రం పండుగ కావడంతో పెద్దఎత్తున నిత్యవసరాలను దుకాణంలో నిల్వ ఉంచగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా సరుకులన్నీ కాలిపోయి 2 లక్షల రూపాయలు ఆస్తినష్టం జరిగిందని బాధితుడు రమేష్ వివరించారు. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలని వేడుకున్నాడు. అగ్నిప్రమాదం జరిగిన కిరాణి దుకాణాన్ని పంచాయతీ కార్యదర్శి ఎ.వి.రమణకుమార్ పరిశీలించారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి



వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

గుడిబండ జులై 08 ప్రభాతవార్త

మండల కేంద్రంలో వైకాపా మండల కన్వీనర్ డిఎల్ యంజారేగౌడ్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ జడ్పిటిసి జిబి శివకుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని, రాష్ట్రంలో పేద ప్రజలకోసం ఆరోగ్యశ్రీ పథకం,108వాహన సేవలు,ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కొనియాడారు. సర్పంచ్ అశ్వత్,వైకాపా నాయకులు రామచంద్ర,గుడ్డదహళ్ళి నాగరాజు,పిజెరంగనాథ్, తిప్పేస్వామి, నటరాజ్ తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

